
# అరెస్టులు చట్టబద్ధమే



కె. బాలగోపాల్

దళితుడైన మంద కృష్ణ మాదిగ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టడం ఎస్.సి, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం పరిధిలోకి వస్తుంది. ఆ చర్యలో పాల్గొన్న వారు జర్నలిస్టులైనప్పటికీ అరెస్టుకు అర్హులే.

మందకృష్ణ మాదిగ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టిన ఘటనపై కేసుపెట్టడం సరైందే. ఆ సంఘటనలో పాల్గొన్నవారిని అరెస్టు చేయవలసిందే. అయితే ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ సంఘటనలో లేరని అంటున్నారు.

ఈ విషయంలో పోలీసులేమైనా వత్తిళ్లకు లొంగారా? అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే సమయంలో 'మా ఎం.డి. రాధాకృష్ణ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టారు కాబట్టి మేమూ మంద కృష్ణ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టామని వారు అనదలుచుకుంటే, అది కోర్టులో డిఫెన్సుకు పనికొస్తుందేమో కానీ సరైన వాదనైతే కాదు.

ఆంధ్రజ్యోతి ఎం.డి. దళితుడు కారు. ఆయన దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టడం, దళితుడైన మంద కృష్ణ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టడం ఒకటి కాదు. ఈ విషయం కేవలం చట్టాల గురించే కాదు, సామాజికంగానూ దాని భావం వేరే ఉంటుంది.

అరెస్టు గురించి చెప్పుకోవాలంటే.. రాత్రిపూట అరెస్టులు చేయడం పోలీసులకు దీర్ఘకాలంగా ఉన్న చెడు అలవాటు. నేరపరిశోధన నుంచి ముద్దాయి తప్పించుకోకుండా ఉండటం, నేరానికి సంబంధించిన సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశాన్ని ఆపడమే అరెస్టుల ముఖ్య ఉద్దేశం. దీనిని మన పోలీసులు ఏనాడో మరచిపోయారు. అరెస్టును వేధింపులో భాగంగా అమలు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి-మందకృష్ణ మాదిగ వివాదాన్ని పరిశీలిస్తే- ఈ మొత్తం ఘటనలో అటు మీడియా -ఇటు ప్రజా ఉద్యమాలు చాలావరకూ అధికార రాజకీయాల వ్యూహాలు- ఎత్తుగడల్లో భాగంగా నడుస్తున్నాయి. మీడియా రాజకీయాలు చేస్తూ, ఎవరైనా ఏమన్నా అన్నప్పుడు మాత్రం 'మేము సమాచార విలువకు ప్రతినిధులం, సమాచార స్వేచ్ఛ ఉండాలి అన్న సూత్రీకరణ చాటున దాక్కోవడం సరైంది కాదు. అట్లాగే అధికార రాజకీయ ఎత్తుగడలకు అనుగుణంగా నడుచుకుంటూ ఎవరైనా విమర్శించినప్పుడు మాత్రం మేము ఆయా సమూహాల ప్రతినిధులం అనడం కూడా తప్పే. ఇద్దరిలోనూ కొంత ఆత్మ పరిశీలన ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు.

వచ్చేది కాదు.

అయితే ఈ సందర్భంగా తమ ఉద్యమంలో లోపాలున్నాయన్న ఆత్మ విమర్శ దళితవర్గాల్లో ఒక మేరకు వ్యక్తమైంది కానీ, ఆ విధమైన ఆత్మ పరిశీలన మీడియా వైపు నుంచి ఏమాత్రం కనిపించక పోవడం దురదృష్టకరం. కేవలం పత్రికా స్వేచ్ఛ, ఫోర్త్ ఎస్టేట్ లాంటి పెద్ద పెద్ద మాటలే తప్ప ఆత్మ పరిశీలన ఏ మేరకూ కనిపించలేదు. తెలుగు మీడియా, ముఖ్యంగా దినపత్రికలు ఎంతమేరకు ఫోర్త్ ఎస్టేట్‌గా వ్యవహరిస్తున్నాయి? ఎంత మేరకు అధికార రాజకీయ ప్రయోజనాలు ఈడేర్చే సాధనాలుగా ఉంటున్నాయన్న అత్మపరిశీలన మీడియాలో ఏమాత్రం కనిపించడంలేదు. ఇరువైపులా ఉన్న లోపాలను గమనించుకుని పరస్పర నిందలు, ఆరోపణలూ మానుకొమ్మని ఇటీవల కొందరు మిత్రులు ఇచ్చిన సూచనను ఇప్పటికైనా పాటిస్తే మంచిది.

**బాడుగ నేతలు వార్త సహేతుకంకాదు**

వారు ఏ ఉద్దేశంతో రాసినా, అందులో ధ్వని అంతా ఉప ఎన్నికల్లో దళిత వర్గాలు రాజశేఖర రెడ్డికి వ్యతిరేకంగా ఉంటారని ఆశిస్తే వారు అలా కాకుండా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటున్నారన్న ఉక్రోషమే ఆ వార్తలో ప్రధానంగా కనిపిస్తుంది. మా ఉద్దేశం అది కాదని ఆంధ్రజ్యోతి వారు అంటే అనవచ్చు కానీ, నా బోటివానికి మాత్రం వార్త చదవగానే అనిపించిన భావమిది. ఒక వైపు సమాచార విలువ అనే దానికి, ఫోర్త్ ఎస్టేట్‌కు ప్రతినిధులమని అంటున్నారు, మరోవైపు రాజకీయాలు చేస్తున్నారు.

తెలుగులో అధిక సర్క్యులేషన్ ఉన్న పత్రికలన్నీ ఇలాగే చేస్తున్నాయి. ఉద్యమకారులు కూడా (కొన్ని మినహాయింపులతో) ఇదే వైఖరి అవలంబిస్తున్నారు. ఇలా అధికార రాజకీయాల ఎత్తులలో భాగస్తులవుతూ మరోవైపు తమకు తాము లేని విలువలను ఆపాదించుకుంటూ ఘర్షణ పడుతుండటంగానే మొత్తం విషయాన్ని అర్థం చేసుకోవాలి.

**నిన్నటి ప్రశ్నకు స్పందన**

**ఎనిమిదేళ్ల కాలంలో పాక్ అధ్యక్షుడు పర్వేజ్ అమెరికా విదేశాంగ మంత్రి కండోలిజా రైస్ 'తొలగింపు' డిమాండ్‌కు అనుకూలమనుకో**

| ఔను | కాదు |
|---|---|
| 54% | 4 |